మావారి లెక్క కరెక్ట్..!

సి.ఎ. సి.ఎస్. సి.డబ్ల్యు ఏ... ఈ మూడు డిగ్రీలను చిన్న వయసులో సాధించిన కొడుకు అవినాశ్‌తో తల్లి భవాని.

సి.ఏ... అనడానికి రెండక్షరాలే అయినా...
అవడానికది చాలామందికి
కలగానే మిగులుతుంటుంది.
సి.ఏలో ర్యాంకులు
వచ్చేది కొద్దిమంది విద్యార్థులకే
ఆ తల్లిదండ్రులు...
గట్టెక్కేశాం అన్నట్లు ఊపిరి పీల్చుకుంటారు.
ఆ ర్యాంకులు మా విద్యార్థులవేనంటూ
తెరమీదికొస్తాయి కాలేజీలు
ఒకే కాలేజీకి ఇన్ని ర్యాంకులు రావడం
ఓ రికార్డు అని ప్రకటించుకుంటాయి
మరి...
సిఎస్... సిఏ... సిడబ్ల్యుఏ
ఈ మూడు కోర్సులూ ఒకరే పూర్తి చేస్తే...
ఆ ఒక్కడు మా అవినాశే అంటున్నారు
హైదరాబాద్‌లోని
ఏఎస్‌రావు నగర్‌కి చెందిన శ్రీమతి భవాని.
పిల్లలను పెంచడంలో ఆమె అనుభవాలే
ఈ వారం పేరెంట్రీ!!

ముగ్గురు పిల్లల తల్లి భవాని, ఉదయమే వండి వార్చి, తొమ్మిదింటికల్లా బాక్సులు సర్ది భర్త సోమలింగంతోపాటు ముగ్గురు పిల్లల్నీ తయారుచేసి స్కూలికి పంపేది. సోమలింగం లెక్కల టీచర్. ఉద్యోగం, పిల్లలు, ఇల్లు... అన్నింటినీ సమన్వయం చేసుకోవడంలో ఆయన లెక్క కచ్చితంగా ఉండేది. ప్రైవేట్ స్కూల్ టీచర్‌గా ఆయన తెచ్చిన చిన్న మొత్తంతో ఇంటిని నడవడంలో భవాని కూడా అరతే తూకంగా ఉండేవారు. కూడిక, తీసివేత, పెంచడం, భాగహారం ఇవన్నీ ఆమెకు ఏ లెక్కల టీచరూ నేర్పకుండానే అలవడ్డాయి. తండ్రి కలలు, తల్లి ఆశలను కలుపుకుని జీవితానికి అంకెల సోపానం వేసుకున్న ప్రమాన్ని తల్లికొడుకులిద్దరూ గుర్తుచేసుకున్నారు.

''పెద్దవాడు కావడంతో వాళ్ల నాన్నగారికి అవినాశ్ మీద ఎక్కువ ఆశలుండేవి. నెల చివరికి చేతిలో డబ్బు కనిపించని పరిస్థితులు కావడంతో త్వరగా చేతికందు వస్తాడని టెన్త్ తర్వాత రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు పరీక్షకు సిద్ధం చేశాడు. అది వచ్చినట్టే వచ్చి చేజారిపోయింది. తర్వాత ఇంటర్‌లో చేరాడు. అప్పటివరకు ఆకతాయిగా ఉన్నవాడు కాస్తా రైల్వే ఉద్యోగం చేజారడంతోనో, అప్పుడు వాళ్ల నాన్న బాధపడడాన్ని చూడడంతోనో కానీ చాలా బాధ్యతగా మారిపోయాడు. వాళ్ల నాన్నతో కలిసి ట్యూషన్లు చెప్పాడు, చిన్న చిన్న దుకాణాల వాళ్లకు పద్దులు రాసేవాడు. ఇలా పార్ట్‌టైమ్ ఉద్యోగాలు చేస్తూ చదువుకున్నాడు'' అన్నారు భవాని.

ప్రతిభావంతులు!

ఒకేసారి ముగ్గురు పిల్లల కాలేజీ ఫీజులు కట్టాల్సి రావడం పెద్ద జీతాలందుకుంటున్న వాళ్లకూడా కొంత భారంగానే ఉంటుంది కదా... మరి మీరు ఏం చేశారు? అన్నప్పుడు ఆనాటి పరిస్థితులను తలచుకుంటూ... ''అవినాశ్, అరవిందల్‌కి ప్రతిభ అవార్డు వచ్చింది. ఆ అవార్డు కింద డిగ్రీ వరకు ఏటా పదివేలు, పీజీలో ఏడాదికి పదిహేనువేలు స్కాలర్‌షిప్ వచ్చేది. అప్పుడు కొంత తెరిపిన పడినట్లు అనిపించింది'' అన్నారామె.

ప్రతిభ అవార్డు ఇద్దరికీ వచ్చిందా అన్నప్పుడు అవినాశ్ అందుకుంటూ ''ఇద్దరికీ వచ్చింది, పైగా ఇద్దరం ఒకేసారి అందుకున్నాం. నేను ఇంటర్‌కి, అరవింద్ టెన్త్‌కి. ఆ అవార్డు అందుకునే టప్పుడు స్టూడెంట్‌తోపాటు తల్లిదండ్రులను కూడా వేదిక మీదకు పిలుస్తారు. అప్పుడు నేను అమ్మానాన్నలను తమ్ముడితో వెళ్లమని, నా పేరెంట్స్‌గా మా ఆంటీ, అంకుల్‌ని తీసుకెళ్లాను. ఆ రోజుకు ఆడాప్షన్ అన్నమాట'' అన్నారు నవ్వుతూ. సిమ్యులేషన్‌ని మేనేజ్ చేయడం చిన్నప్పటి నుంచే ఉందన్నమాట అన్నప్పుడు... ''మా నాన్నకి తెలియకుండా సినిమాకు వెళ్తూ అమ్మకి చెప్పి వెళ్లడం దగ్గర్నుంచి'' అన్నారు. నిజమేనా అన్నట్లు భవాని వైపు చూడగానే ఆమె... ''సినిమాకు వెళ్లానని చెప్పా నాన్న అడిగితే నువ్వే చెప్పాయే అనేవాడు. ఆయన అడిగితే - అప్పుడు నాకు చెప్పి వెళ్లడనేదాన్ని. ఇలా నాకు తెలిసి ఆయన దృష్టికి రాని సినిమాలు లిస్టు పెద్దదే ఉంటుంది. బాల్యం నుంచి అవినాశ్‌కి ఫ్రెండ్స్, సోషల్ మూవింగ్ ఎక్కువ. ఆ లక్షణమే ఈ ప్రొఫెషన్‌కి ఉపయోగపడుతోంది'' అన్నారామె.

ఎవరు ఏం చదవాలి?

ఎవరిని ఏ కోర్సు చదివించాలన్న నిర్ణయం ఎలా జరిగిందన్నప్పుడు... ''అంతా వాళ్ల నాన్నగారే. అమ్మాయి సుష్మకి ఇంగ్లిష్ బాగా వస్తోందని ఇంగ్లిష్ లిటరేచర్ చదివించారు. అవినాశ్‌కి సైన్సు ఇష్టం లేదు. మాథ్స్ నూటికి నూరు మార్కులు తెచ్చుకునేవాడు, దాంతో ఈ ప్రొఫెషన్ వైపు ప్రోత్సహించారాయన. అరవిందర్ ఐటీ ఇష్టం. ఐఐటీలో చదవాలని కోరిక, బిట్స్‌లో సీట్ వచ్చింది కానీ అంత ఫీజులు కట్టడం కష్టమని వదిలేయక తప్పలేదు. ఎంసెట్‌లో 111 వ ర్యాంకు రావడంతో కూకట్‌పల్లి జెఎన్‌టియులో ఈసీఈలో చేర్చాం'' అన్నారు.

ఒకేసారి మూడు కోర్సులు చేయాలనేది ఎవరి ఆకాంక్ష అన్నప్పుడు అవినాశ్ మాట్లాడుతూ... ''నాన్నగారు సిఎస్‌లో చేర్చారు. అప్పుడే సిఎ కూడా అప్లయ్ చేస్తానంటే ఒకేసారి రెండింటికీ మీరే కాన్సన్‌ట్రేషన్ కష్టమవుతుంది, ముందు ఇది కానివ్వు అన్నారు. ఇంట్లోవాళ్లకు తెలియకుండా ఫ్రెండ్స్ దగ్గర డబ్బు తీసుకుని సిఎ, సిడబ్ల్యుఏ కూడా అప్లయ్ చేశాను. మూడూ ఒకేసారి క్లియర్ అయ్యాయి. సర్టిఫికేట్‌లు నాన్నగారి చేతిలో పెట్టాను'' అన్నారు. ఆ సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ భవాని... ''అప్పుడు మా వారు చాలా సంతోషించారు. మా వారి కళ్లలో అంతటి ఆనందాన్ని ఇన్నేళ్ల మా వైవాహిక జీవితంలో మరే సందర్భంలోనూ చూడలేదు. అంతలా పొంగిపోయారు'' అంటూ ఉద్వేగంతో ఆగిపోయారామె.

మంచిచెడుల విచక్షణ!

ఎక్కువ జాగ్రత్తలు చెప్పింది మగపిల్లలకే సంటూరు భవాని సంతృప్తిగా. లిమ్కా రికార్డుకు దరఖాస్తు పెట్టడాన్ని ప్రస్తావించినప్పుడు ''పాతికేళ్ల వయసులో ఈ మూడు కోర్సులను పూర్తిచేయడం ప్రపంచ రికార్డు. 2005లో పూర్తయిన వ్యక్తి నాకు తెలియదు. తర్వాత ప్రొఫెస్ట్ చెబితే అప్లై చేశాను. పరిశీలనలో ఉంది'' అన్నారు అవినాశ్.

అమ్మాయి సుష్మ తరండి వారసత్వాన్ని కొనసాగిస్తున్న సంగతిని ప్రస్తావించినప్పుడు అవినాశ్... ''టీచింగ్ బ్లడ్ నాలోనూ ఉంది. గెస్ట్ ప్యాకల్టీగా క్లాస్‌లు తీసుకుంటున్నాను. రచింద్రభారతిలో మోటివేషన్ మీద క్లాస్ ఇచ్చిన వాళ్లలో నేనే చిన్నవాడిని. అదీ రికార్డే. అప్పుడు కూడా చిన్నవయసులో సిఎస్, సీఏ, సిడబ్ల్యుఏ మూడు కోర్సులను పూర్తి చేసిన నా రికార్డు తెలుసుకుని ఆటోగ్రాఫ్ అడుగుతుంటే చాలా సంతోషం కలిగింది. లిమ్కా బుక్ వాళ్లు నిర్ధారించినప్పుడు కూడా అంతటి ఆనందాన్ని పొందుతానో లేదో. అధికారికంగా రికార్డు అందుకున్నరోజు నాన్నగారు ఉంటే చాలా సంతోషించేవారు కదా అనిపిస్తుంటుంది'' అన్నారు ఉద్వేగంగా.

ఈ తల్లీకొడుకులు పంచుకున్న ప్రతి సంఘటన, ప్రతి సందర్భంలో సోమలింగంగారి ప్రస్తావన ఉంటూనే వచ్చింది. భవాని లోపలికి వెళ్లిన వ్యక్తి ''మా నాన్న పోయి పేడాడు అయింది, కానీ అమ్మ ఇంకా మామూలు కాలేజీపోతోంది'' అన్నారు అవినాశ్. నిజానికి అవినాశ్ కూడా ప్రతి విజయాన్ని గుర్తు చేసుకుంటూ 'ఇప్పుడు నాన్నగారు ఉండి ఉంటే...' అనుకోవడం చూస్తే ఇతడిని తండ్రి జ్ఞాపకాలు అంటిపెట్టుకునే ఉన్నాయని పించింది.

- వాకా మంజులారెడ్డి, సాక్షి ఫీచర్స్ ప్రతినిధి

తల్లిదండ్రులు బ్రహ్మదేవర సోమలింగం, భవానిలతో పిల్లలు అవినాశ్, అరవింద్, సుష్మల ఫ్యామిలీ ఫొటో

సుష్మ: ఎం.ఎ (ఇంగ్లిష్), ఎంఫిల్, పిహెచ్‌డి. రెండు గోల్డ్ మెడల్స్ తీసుకుంది (ఎం.ఎ, ఎం.ఫిల్)
నారాయణమ్మ కాలేజీలో ఇంగ్లిష్ ప్రొఫెసర్
అవినాశ్: సిఎస్, సిఏ, సిసిడబ్ల్యుఏ, ఎం.కామ్.
అరవింద్: బీటెక్. హైటెక్ సిటీలో ఉద్యోగం.

పిల్లలందరూ ప్రయోజకులయ్యారు

''ఆయనకు మగపిల్లలను జాగ్రత్తగా పెంచకపోతే ఎలా అనే భయం ఉండేది. ఎక్కువ హెచ్చరికలు, జాగ్రత్తలు అబ్బాయిలకే చెప్పండివారు. ఆయన ఎంత ప్రేక్షగా ఉన్నప్పటికీ, పిల్లలందరికీ ఎక్కువ అటాచ్‌మెంట్ ఆయనతోనే. ఇప్పుడైతే ముగ్గురూ నన్ను అనుక్షణం కనిపెట్టుకుని ఉన్నంత భద్రంగా చూసుకుంటున్నారు. వాళ్ల నాన్న పిల్లలకు 'తెలివితేటలను మించిన అస్తి మరొకటి ఉండదు. మీరే నా అస్తి' అనే వారు. అన్నట్లుగానే అందరూ ప్రయోజకులయ్యారు''.

సంజీవ్ కపూర్ వంటిల్లు

శ్వేతసౌధం వంటింట్లో అడుగుపెట్టిన భారతీయుడు... మాటలతోనూ నోరూరించే వంటగాడు... వండి, వడ్డించి, తిని చూపించే భీముడు... కరగని వెర్జెటేబుల్ పరిచయం చేసే బోజనప్రియుడు... పేరొందిన షెఫ్‌లు సైతం టిప్స్ తీసుకునే ఆ వంట గురు... సంజీవ్ కపూర్!

'వంట చేయడం చాలా సింపుల్' అంటూనే... జాతీయ అంతర్జాతీయ వంటలని చిటికెలో సిద్ధం చేస్తారు సంజీవ్ కపూర్.

ఐదుగుడు సంజీవ్ కపూర్ ప్రతిరోజూ మన కోసం వస్తున్నారు **'సాక్షి' టీవీలో!**

అద్దిరిపోయే టిప్స్‌తో సంజీవ్ కపూర్ వంటిల్లు సోమవారం నుండి గురువారం వరకు **ప్రతిరోజూ మధ్యాహ్నం 2.30 గం.లకు;**
తిరిగి బెస్ట్ ఆఫ్ సంజీవ్ కపూర్ **ప్రతి ఆదివారం 2.30 గం.లకు.**
ఈవారం వంటలు...
పోహా కట్‌లెట్, మిక్స్‌డ్ వెజిటబుల్ ధమాక చనా, ఎగ్‌లెస్ చాకొలెట్ కేక్

జగన్ కోసం 358 రోజులు

విశ్వసనీయతకు మారు పేరు జగన్

ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండటమే విశ్వసనీయత. అది వైఎస్సార్ కుటుంబానికే దక్కుతుంది. నాయకత్వ లక్షణాలు ఇలా ఉండాలి అని చెప్పకనే చెబుతూ, పరిస్థితులతో రాజీలేని పోరాటం చేస్తున్న మడమ తిప్పని నాయకుడు మన జగన్. ఒక్క ఓదార్పుయాత్ర చాలు ఆయన విశ్వసనీయత గురించి చెప్పడానికి. ఆప్రమంగా అరెస్టు అయినా, కుటుంబ సభ్యులకు దూరమైనా, మొక్కవోని ధైర్యంతో నిలబడగలగడమే విశ్వసనీయత. వయస్సులో చిన్నవాడైనా తలలు వంచిన కురువృద్ధులతో పోటీపడి తన సత్తా చాటి నిజాయితీని నిరూపించుకోవడమే విశ్వసనీయత. అందరూ కలిసి కుయుక్తులు పన్ని జైలు నుంచి ఆయన బయటకు రాకుండా కల్పిస్తున్న ఆపరోధాలకు వెరవక ప్రజాసంక్షేమం కోసం పథకాలు రచిస్తూ ఉండడమే విశ్వసనీయత. అధికారం కోసం, కుర్చీ కుమ్ములాట కోసం వైఎస్సార్‌ను అదే పనిగా తిట్టిన రాజకీయ నాయకులతో సైతం తనదైన శైలిలో హుందాగా వ్యవహరించడమే విశ్వసనీయత. అబద్ధాలతో, కుతంత్రాలతో, సీరాజకీయాలతో, అసత్య కథనాలతో ఎంత దుష్ప్రచారం చేసినా ఏటుగా సమాధానం ఇచ్చే వ్యక్తిత్వమే విశ్వసనీయత. చెరగని చిరునవ్వుతో 'దేవుడు తోడున్నాడు, న్యాయమే గెలుస్తుందని' దృఢచిత్తంతో ముందుకెళ్లడమే విశ్వసనీయత. అందరి మనసులో చిరస్థాయిగా నిలిచిన రాజన్నను దోషిగా చూపించి, జగన్‌ను జైలుకు పంపి వాళ్ల కుటుంబాన్ని ఇబ్బందులకు గురిచేసిన కాంగ్రెస్ పార్టీకి, పెద్దలకు వచ్చే ఎన్నికల్లో గుణపాఠం చెప్పబోయేది కూడా జగన్‌కు ఉన్న ఈ విశ్వసనీయతే.

- జి.ఎం.విద్యావతి, కర్నూల్

జర్నోబైట్

వానరస్త్రీలకు తోకలుండనిది అందుకే...

అవధానం తెలుగువారి సొంతం. అవధానం తెలుగువారి ప్రాణం. ఈ ప్రక్రియ పేరు చెప్పగానే మనకి జంటకవుల గుర్తుకువస్తారు. తిరుపతి వేంకటకవులు... కొప్పరపు కవులు.. రామకృష్ణ కవులు.. ఇలా చెప్పుకుంటూ వెళితే జాబితా పెద్దదే అవుతుంది. అయితే వీరంతా పురుష పుంగవులు. మరి స్త్రీలు అష్టావధానాలు చేయలేరా... పద్యాలు చెప్పి వృచ్చక మహాశయులను మెప్పించలేరా... ఆశేష జనవాహినిని తమ మృదుమధుర కవితావైభవంతో ఆకట్టుకోలేరా... ఈ ప్రశ్నలకి సమాధానంగా నిలుస్తున్నారు జంట కవయిత్రులైన బులుసు అపర్ణ, పుల్లాభట్ల నాగశాంతి స్వరూప.

వలిశిన ప్రతిచలుకూ పద్యమే అన్నట్లుగా సాగుతుంది వీరి అవధానం. హాస్యచతురత, కవిత్వపటుత్వం, సమయస్ఫూర్తి... వీటన్నింటికీ మారుపేరుగా నిలిచే అపర్ణాస్వరూపల ద్వయం తెలుగు అవధానరంగానికి తలమానికం. డా. మాశిపాళ్ల మహదేవమణి శిక్షణలో పద్యం నేర్చి, అవధానాలు నిర్వహించి వీరిద్దరూ రాటుదేలారు. ''ముదితల్ నేర్వగరాని విద్యగలదే'' అన్నట్లుగా ఆంధ్రావనిలో అవధానాలు చేస్తూ వీరిచిహారాం చేస్తున్నారు. ఇటీవల విశాఖపట్నంలోని గాయత్రీ విద్యాసరస్వత్ కళాశాలలో వీరి అష్టావధానం జరిగింది. రిపోర్టింగ్ డ్యూటీ మీద ఎక్కడెక్కడో తిరిగి ఆ దోవన వస్తుంటే గాయత్రీ కాలేజీ బయట పెద్ద బోర్డు కనిపించింది. జనం తండోప తండాలుగా తరలివచ్చినట్టుగా కార్లు, మోటారువాహనాలు లెక్కకు మిక్కిలిగా పోగుపడి కనిపించాయి. అవధానం చూడాలన్న ఉత్సుకతతో కళాశాల ప్రాంగణంలో అడుగుమోపాం. ఇకనేం. పద్యాల విందే విందు. చమత్కారాల పసందు.

అష్టావధానం చేస్తున్న జంట కవయిత్రులు బులుసు అపర్ణ, పుల్లాభట్ల నాగశాంతి స్వరూప.

మహదేవమణి సంచాలకత్వంలో, క్రిక్కిరిసిన ప్రేక్షకుల నడుమ అపర్ణ, స్వరూప పద్యాలను ఆశువుగా చెప్పుకుపోతున్నారు. ఎనిమిది మంది పృచ్చక శిభామణులు వారిని నిలువరించేందుకు నానాపాట్లూ పడుతున్నారు. కానీ ఫలితమే కనిపించడేదు. నిషిద్ధాక్షరిని ఈ జంట కవయిత్రులు పూర్వపక్షం చేశారు. వ్యస్తాక్షరిని సవ్యాక్షరిగా మార్చి పద్యపాదం చెప్పేశారు. వేమన, నన్నయ, పోతన, సోమన పదాలతో దత్తపదిని పూరించమంటే తల్లి కనపే మనదు భాష వెల్లివిరియ.. అంటూ క్షణాల్లో కానిచ్చేశారు. మధ్య మధ్య వర్ణనాంశాన్ని అద్భుతంగా నిర్వహించారు. ఎం.ఎ.బి.యిడి చేసి, కొంతకాలం టీచర్‌గా ఉద్యోగం చేసిన అపర్ణ, ఎం.ఎ చేస్తున్న స్వరూపలకు వారి కదువ అవధానానికి ఎంతో వన్నె తెచ్చింది. వానరాలకే గాని, వానర స్త్రీలకు తోకలెందుకుండవు.. అని పాసకలో పుదకలా అడ్డొచ్చే అప్రస్తుత ప్రసంగమూర్తికి తగిన సమాధానం చెప్పారు.'' తోకజాడించేదే ఎప్పుడూ మగాళ్లే. కాబట్టే మహిళలకు దేవుడు తోకలివ్వలేదు'' అని చెప్పి అందరినీ ఘొల్లుమనిపించారు. అపర్ణ, స్వరూపల పద్యధార, ధారణ అమోఘం. వీరి ధ్రుఢ భావైక్యత అనితరసాధ్యం.

తెలుగుతల్లికి కవితాభరణాలుగా విరాజిల్లుతున్న అపర్ణ, స్వరూపలను చూస్తుంటే, వారి పద్యాలు వింటుంటే మన అమ్మానాన్నల ప్రేమే మనకి అనుభవంలోకి వస్తుంది. అది వారి నడతలోని గొప్పతనం. తెలుగు పద్యం గొప్పతనం. మందుటెందట్లో శీతల పద్యచందనాలు చల్లిన ఈ కవయిత్రుల జంటకు వాళ్లేరు వాసులు బ్రహ్మరథం పట్టింది అందుకే.

- డా. చింతకింది శ్రీనివాసరావు

ఫోటోలు: పి.ఎన్. మూర్తి.